పెన్ పవర్
తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు



### వైసీపీ ప్రభుత్వం కొత్త కొత్త జీవోలు తీసుకురావడం వల్ల

# రైతులు చాలా ఇబ్బంది పడ్డారు..

**మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్..**

ఎన్ పవర్, గుంటూరు, నవంబర్, 22.98% భూ కేటాయింపులు పూర్తి.అమరావతి రాజధాని భూముల్లో 98% ప్లాట్లు కేటాయింపులు ఇప్పటికే జరిగిపోయాయి. మిగిలిన 2% కేటాయింపులలో ఏర్పడ్డ సమస్యల గురించి ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్నాం. జగన్ ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల సమస్యలు తలెత్తాయి. ఇప్పుడు ఆ సమస్య లేకుండా ఈ సమావేశంలో కాంట్రాక్టర్లు, రైతులు, అధికారులు, నాయకులు అందరిని ఒక వేదికపైకి తీసుకువచ్చి పరిష్కారాన్ని తీసుకొస్తున్నాం వైసీపీ ప్రభుత్వం కొత్త కొత్త జీవోలు తీసుకురావడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారు. ఆ సమస్యలపై ప్రతి 2 వారాలకు ఒకసారి రివ్యూ నిర్వహించి సమస్యకు పరిష్కారానికి కృషి చేస్తున్నాం.అపోహలు నమ్మవద్దు. రాజధాని భూ సమస్యలై వస్తున్న అపోహలు నమ్మవద్దని ప్రజలను, రైతులను విజ్ఞప్తి చేస్తున్నానునేను, నారాయణ , ఎమ్మెల్యే ,అధికారులు అందరం కూర్చుని 6 నెలల్లో సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీద ఉన్నటువంటి అభిమానంతో రాజధాని నిర్మాణం నిమిత్తం 30 వేల మంది రైతులు వారి భూములను ఇచ్చారు.టిడిపి ప్రభుత్వం మారాక చాలామంది ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకపోయినా, సరే రైతులు ధైర్యంగా బయటకు వచ్చి వైసిపి ప్రభుత్వ తీరుపై పోరాడారు జరీబు ల్యాండ్.సుమారు 33,411 ఎకరాలు భూములు ఉంటే అందులో సుమారుగా 719 ఎకరాలు మాత్రమే పెండింగ్ ఉన్నాయి.లంక గ్రామాల్లో 126 ఎకరాలు, కోర్టు కేసుల కారణంగా మరికొన్ని, అసైన్డ్ భూమి కింద 37 ఎకరాలు ఇలా సుమారు 719 ఎకరాలకు సంబంధించి సమస్య మాత్రమే ప్రస్తుతం పెండింగ్ లో ఉంది. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తే కొలిక్కి వస్తుంది అనే అంశంపై చర్చించాము. ఇందులో జరీబు ల్యాండ్ 9,625 ఎకరాలు ఎలాంటి సమస్య లేకుండా పంపిణీ చేశారు. అందులో కొన్ని జెన్యూన్ గా చేర్చగా, మరికొన్ని జరీబులోకి రాకపోయినా సరే చేర్చుకున్నారు. ఇందులో జెన్యూన్, నాన్ జన్యూన్ భూముల వివరాల సేకరణ పై దృష్టి పెట్టాము. ఇందులో 183 ఎకరాల అంశాలపై ఇష్యూ ఉంది.ఈ 183 ఎకరాల్లో కూడా ముందుగా సుమారుగా 86 ఎకరాలను ప్రభుత్వం జరీబుగా ప్రకటించి, తిరిగి ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం జరిగింది. మిగిలిన సుమారు 100 ఎకరాలలోపు భూములు కూడా అదనంగా ఇందులో చేర్చబడ్డాయి. ఈ సమస్యపై పరిష్కారం దిశగా 30 రోజుల్లో పూర్తి వివరాలు సేకరించి పరిష్కరించబోతున్నాము.గ్రామ కంఠం సమస్య.గ్రామ కంఠంలో లేకపోయినా ఉన్నట్లుగా తీసుకున్నట్లయితే వాటిని తిరిగి వెనక్కి తీసుకుని, గైడ్లైన్స్ ప్రకారం ఫాలో అయిన వాటికి మాత్రమే అనుమతి ఇస్తాము. దీనికి సంబంధించి అడిషనల్ కమిషనర్ భార్గవ్ 30 రోజుల్లో రిపోర్టు తయారు చేస్తామని చెప్పారు. లంక గ్రామాలు.జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత లంక గ్రామాల్లో భూముల అంశాలపై కొన్ని కేసులు పెట్టారు. అయితే ఆ సమస్యను పరిష్కరిస్తూ లంక గ్రామాలలోని రైతులకు వేరే చోట భూములను కేటాయించి ఉపయోగపడేలా చేయాలని ముఖ్యమంత్రి అలాగే నారాయణ నిర్ణయించారు. దీనిపై ఎన్ జి టి పరిధిలో కేసులు నడుస్తున్నాయి. వాటి తీర్పులు వెలువడిన అనంతరమే తదుపరి నిర్ణయాలు తీసుకోబడతాయి.అసైన్డ్ భూములు.అసైన్డ్ భూములు కేటగిరి - 4 లో ప్రస్తుతం 290 ఎకరాలు ఉన్నాయి. అప్పట్లో రైతులు తమ భూములు అమ్ముకున్నా సరే వారికి న్యాయం జరిగేలా చేయాలని 2014 - 19 సమయంలో చంద్రబాబునాయుడు గారు నిర్ణయించారు.అయితే జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత ఆ నిర్ణయాన్ని ఆపేసి రైతులను ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రి వర్గ ఉప సంఘం నియమించడం జరిగింది. ఈ సంఘం ఇచ్చే నివేదిక ఆధారంగా 90 రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించేలా చూస్తాము. ఇందులో కొన్ని కుటుంబ పరమైన భూముల సమస్యలపై కూడా దృష్టి పెట్టాము. ఈ సమస్యను కూడా రాబోయే 90 రోజుల్లో పరిష్కరించబోతున్నాము.మౌలిక సదుపాయాల ఏర్పాటు.25 గ్రామాలకు కేటాయించిన కాంట్రాక్టర్లు కేటాయించిన పనులను త్వరగా పూర్తి చేసిన చర్యలు తీసుకుంటున్నాము. రాబోయే పదిహేనేళ్లలో పెరగబోయి జనాభాను దృష్టిలో పెట్టుకొని డ్రింకింగ్ వాటర్, యు జి డి, స్ట్రీట్ లైట్స్ వంటి మౌలిక సదుపాయాలను ఐదు కేటగిరీలుగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందుకు సంబంధించిన డిపిఆర్ లను డిసెంబర్ 30వ తేదీ లోపు సిద్ధం చేసి వాటిని పారదర్శకంగా ప్రజలకు రైతులకు తెలియజేసేలా ఏర్పాటు చేయబోతున్నాం. ఆరు నెలల కాలపరిమితితో ఆ పనులను కూడా పూర్తి చేయబోతున్నాం. అలాగే స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాల్స్ తదితర నిర్మాణాలపై త్వరలో నిర్ణయం తీసుకొంటాం.ప్లాట్లు డివైడ్ చేసి బౌండరీలు ఏర్పాటు ప్రక్రియ డిసెంబర్ 5 కల్లా పనులు ప్రారంభించబోతున్నామఇకనుంచి ప్రతి రెండు వారాలకు ఒకసారి రివ్యూ నిర్వహించి అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేస్తాం.నారాయణ గారి కామెంట్స్.సిఆర్డిఏ పరిధిలో ఉన్నటువంటి రైతుల సమస్యలపై ఈరోజు చర్చించాము ఈ సమావేశంలో రైతులతో కూడా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాము రాజధాని నిర్మాణానికి ఎవరైతే భూములు ఇచ్చారో, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామని మరోసారి భరోసా ఇస్తున్నాముకేంద్రమంత్రి పెమ్మసాని చెప్పిన విధంగా ప్రతి ఒక్క సమస్యను తీక్షనంగా పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తాము 719 ఎకరాలలో 300 ఎకరాల సమస్య త్వరలోనే పూర్తికాబోతోందిఈ సందర్భంగా కొందరు చెప్పి చెప్పే అపోహలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.ఎమ్మెల్యే శ్రావణ్ కామెంట్స్ఈ సమావేశంలో కేంద్రమంత్రి చెప్పిన విధంగా లేఔట్ లో సర్వే రాళ్ళు ఏర్పాటు చేయడంపై సమగ్రంగా చర్చించాముమౌలిక సదుపాయాల గురించి డీపీర్ లు తయారు చేయాలని మేము ఎప్పటి నుంచో కోరుతున్నాము, ఈ సమావేశం ద్వారా ఆ అంశంపై మరో అడుగు ముందుకు పడిందిఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రతి గ్రామంలోనూ అందుబాటులోకి రావాలిమల్కాపురం, లింగాయపాలెం తదితర గ్రామాల్లో స్మశానాలు లేవు. వాటికి సంబంధించిన సమస్యలపై కూడా పరిష్కారం దిశగా ఈ సమావేశంలో చర్చించాము.వీటన్నిటికి సంబంధించిన డీపీర్ లు సిద్ధం చేయడానికి నెల సమయం పడుతుందని అధికారులు వివరించారు.ఆ సమస్యలపై గ్రామ సభలో పెట్టి మరీ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కూడా సేకరించి, పరిష్కారానికి కృషి చేసే విధంగా ప్రయత్నిస్తున్నాము. జి.ఓ నెంబర్ 41 ద్వారా అప్పుతోనే చంద్రబాబు నేతృత్వంలో ఈ సమస్య పరిష్కారాన్ని కృషి చేశాము.అసైన్డ్ భూములు రైతులను మోసం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి, ఆయన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఈ సమస్యలు తలెత్తాయి. ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఈ అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాము. కేంద్ర మంత్రిపై పెమ్మసాని అలాగే పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నేను కలిసి ప్రతి 10 - 15 రోజులకు ఒకసారి ప్రత్యేక చర్చల ద్వారా సమస్యను పరిష్కరిస్తాము



### అంగరంగ వైభవంగా ప్రారంభమైన

# "ది గుంటూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంక్" 18వ బ్రాంచ్..

పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 22.

గుంటూరు నగరం లోనీ శారద కాలనీ మెయిన్ రోడ్డు వసంతరాయపురం లో "ది గుంటూరు కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్" 18వ నూతన బ్రాంచినీ బ్యాంక్ చైర్మెన్ శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ , ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ , జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , మద్దిరాల మ్యానీ ప్రారంభించడం జరిగినది.గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ....బ్యాంకు 18వ బ్రాంచి ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అర్బన్ బ్యాంక్ పేద మధ్యతరగతి వారికి అందుబాటులో ఉంటుంది, చిరు వ్యాపారులకు అండగా నిలబడుతుంది, ఈ బ్యాంకు 1100 కోట్ల టర్నోవర్ తో నడుస్తుంది, బ్యాంకు 75 సంవత్సరాలు ప్రజలకు సేవలు అందిస్తూ దిగ్విజయంగా నడుస్తుంది, ఈ బ్యాంకు చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గణనీయమైన అభివృద్ధిని సాధిస్తు, దిన దిన అభివృద్ధి చెందుతుంది అని తెలియజేశారు. బ్రాంచ్ ప్రారంభోత్సవానికి గుంటూరు నగరంలోని ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, బ్యాంకు పాలకవర్గం మరియు సిబ్బంది పాల్గొని ది గుంటూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ మరింత అభివృద్ధి చెందలని ఆకాంక్షించారు.






### విజిలెన్స్ అవేర్నెస్ వర్క్షాప్ ను ప్రారంభించిన..

# ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, నక్కా ఆనంద్ బాబు..

పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 22.

గుంటూరు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విజిలెన్స్ అవగాహన సదస్సు వర్క్షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యి ప్రసంగించారఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని ప్రేమగా "బాబా" అని పిలుచుకుంటానని, ఒక ఆడపిల్లగా చదువుకునే అవకాశం, హక్కులు, రాజ్యాంగం ఇచ్చిన రక్షణ అంతా ఆయన వంటి మహనీయుల పోరాట ఫలితమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. కమ్యూనిటీ గౌరవం పుట్టుకతో కాక వ్యక్తిత్వం, ప్రతిభ, కృషి ద్వారా వస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ఎస్బీఐ సేవలు దేశవ్యాప్తంగా విశ్వసనీయమైనవని, బ్యాంకులో మహిళా సిబ్బంది సంఖ్య తక్కువగా ఉండడం బాధాకరమని, వారికి మరింత అవకాశాలు కల్పించాలని కోరుతూ, బ్యాంక్ కు వచ్చే మహిళలకు సపోర్ట్ ఇవ్వాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.అంబేద్కర్ కోరుకున్న సమానత్వం వేదికలపై కూడా ప్రతి ఫలించాలని, పురుషులతోపాటు మహిళలు సమానంగా ప్రాతినిధ్యం వహించాలన్నారు.అసోసియేషన్ ఏర్పాటు చేసిన లక్ష్యాలు, అజెండాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, నిష్పక్షపాత అజెండాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైతే తన దగ్గరకు వ్యక్తిగతంగా రావచ్చని, సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చి, కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు




# దేశ సమైక్యతా కోసం ధృడంగా నిలబడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్


పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 22 విజయవంతమైన సర్దార్150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్రదేశ సమైక్యతా కోసం ధృడంగా నిలబడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని డాక్టర్ కోయ సుబ్బారావు కిట్స్ కాలేజెస్ ఛైర్మన్ అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ గుంటూరు శనివారం వింజనంపాడు లో సర్దార్150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర కిట్స్ కాలేజ్ లో ప్రారంభం ఐంది. డాక్టర్ కోయ సుబ్బారావు కిట్స్ కాలేజెస్ ఛైర్మన్, డాక్టర్ కే హరిబాబు డైరెక్టర్, డాక్టర్ పి బాబు ప్రిన్సిపాల్, డాక్టర్ కె చంద్రారెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్ స్వాతి, నవీన్ ఎన్ సి సి ప్రోగ్రాం ఆఫీసర్స్ తదితర అతిధులు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించడంతో కారక్రమం ప్రారంభం కాగా డాక్టర్ కోయ సుబ్బారావు కిట్స్ కాలేజెస్ ఛైర్మన్ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు, కార్యక్రమం లో డా. సుబ్బారావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ విభజిత భారతాన్ని ఏకతా సూత్రంలో కట్టిన సమైక్య భారత్ నిర్మాతగా నిలిచిపోయారు అని అన్నారు. సర్దార్






వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు. కిట్స్ కళాశాల డైరెక్టర్ డా. కే హరిబాబు మాట్లాడుతూ వ్యక్తిగత ప్రాంతీయ ప్రయోజనాల కంటే దేశ సమైక్యతా గొప్పదని చాటి చెప్పిన సర్దార్ పటేల్ ఆధునిక భారత దేశానికీ పునాదులు వేయడానికి అ విశ్రాంతం గా కృషి చేశారని కొనియాడారు. మేరా యువ భారత్ గుంటూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ సర్దార్ 150 యూనిటీ మార్చ్ మై భారత్ గుంటూరు మరియు జిల్లా పరిపాలన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఆద్యంతం కోలాహలం గా ప్లకార్డ ప్రదర్శన తో జరిగిన ఈ యూనిటీ మార్చ్ లో పట్టణం లోని పలు కళాశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా నినాదాలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ ఆత్మా నిర్భర్ భారత్ ప్రతిజ్ఞను అందరూ చేశారు.

# యడ్లపాడులో లేప్రోసి విభాగం అధికారులు పర్యటన..



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 22 : యడ్లపాడు : లేప్రోసి విభాగం స్టేట్ టీమ్ నుంచి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె. ఉషారాణి, జూనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. జయరామ కృష్ణ వారిద్దరూ ఈరోజు యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నవంబరు 17 నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న ఎల్ సి డి సి కార్యక్రమం (లేప్రోసి వ్యాధి అనుమానితుల సర్వే) అమలుపై వారు వివరాలు సేకరించారు. వైద్యాధికారులు డాక్టర్ పి.భరద్వాజ,డాక్టర్ ఎం. ప్రభాకరరావు నుండి సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి యాక్షన్ ప్లాన్ ప్రకారం కారుచోల, యడ్లపాడు%-%1 ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఇంటింటి సర్వే నిర్వహణ విధానాన్ని పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి సూచనలు అందించారు.గ్రామ ప్రజలకు లేప్రోసి సర్వే అవసరాన్ని వివరించి, సర్వే ద్వారా గుర్తించిన అనుమానితులను ప్రతిరోజూ పీహెచ్సీ వద్ద పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అనంతరం ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో పల్నాడు జిల్లా వైద్యఆరోగ్య శాఖ లేప్రోసి విభాగానికి చెందిన డి పి ఎం ఓ లు బి.ప్రభాకరరెడ్డి, జె.వి రమణారావు, వైద్యాధికారి డాక్టర్ పి.భరద్వాజ సహా ఇతర అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





